ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 13 అక్టోబర్ 2024

Digital Edition

దసరా సంబరాల్లో అభివృద్ధి జాతర..

ప్రజా గొంతుక డెస్క్

సీఎం రేవంత్రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో పర్యటిస్తున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని జరిగే వేడుకల్లో పాల్గొంటున్నారు. సీఎం హోదాలో రేవంత్ తొలిసారి తన స్వగ్రామానికి వచ్చారు.ముఖ్యమంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూల జల్లులు, డప్పు దరువులు, కోలాటాలతో ఆహ్వానించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.18 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అంతర్గత రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.32 లక్షలతో చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిము శంకుస్థాపన చేశారు.రూ.55 లక్షలతో నిర్మించిన యాదయ్య స్మారక గ్రంథాలయాన్ని ప్రారంభించారు. రూ.64 లక్షలతో ఆధునిక బస్టాండ్, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. రూ.70 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. రూ.18 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు.

పండుగ రోజు పాలనలో సీఎం బిజీబిజీ

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా పండుగ రోజు కూడా సమీక్షలు నిర్వహిస్తున్నారు.. ఉండవల్లిలోని తన నివాసంలో సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ రివ్యూకు మంత్రి నాదెండ్ల మనోహర్తో పాటు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు.. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు పౌరసరఫరాల శాఖ ద్వారా చేపట్టిన చర్యలపై సమీక్షించారు సీఎం చంద్రబాబు..అయితే, నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు మంత్రి నాదెండ్ల ., అధికారులు..డిమాండ్ కు తగిన విధంగా నిత్యావసర వస్తువుల దిగుమతి, దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష చేశారు.. ప్రస్తుతం రైతు బజార్ల ద్వారా చేపట్టిన వివిధ అమ్మకాలు, కౌంటర్ల ఏర్పాటుపై కూడా సీఎం కు వివరించారు అధికారులు..కాగా, క్రమంగా కూరగాయలు, వంటనూనెలు.. ఇలా అన్ని వస్తువుల ధరలు పైపైకి కదులుతోన్న సమయంలో.. టమోటాలు, ఉల్లిగడ్డ, వంటనూనెలు.. ఇలా కొన్నింటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్కువ ధరకే అందిస్తున్నది.

బోరు బావులకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. రైతుల బోరు బావులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా అన్నదాతలకు అదనపు ఆదాయం వస్తుందని భట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. అశ్వరావుపేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నిర్మించిన పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. రూ.36కోట్లతో నిర్మించిన 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్ను డిప్యూటీ సీఎం భట్టితోపాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ..” న్యూ ఎనర్జీ పాలసీపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. త్వరలో రైతుల బోరు బావులకు ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. దీని ద్వారా రైతులకు కరెంట్ ఖర్చు ఉండదు. పైగా సోలార్ ప్యానల్స్ ద్వారా మిగిలిన విద్యుత్ను గ్రిడ్కు సరఫరా చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం వస్తుంది. పంటతోపాటు పవర్పైనా అన్నదాతలు అదనపు లాభం పొందేలా పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాం. ముందుగా పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ ఖర్చుతో రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టు చేపడతాం. విజయ దశమి రోజు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో బయో మాస్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రపంచమంతా థర్మల్ పవర్ నుంచి గ్రీన్ పవర్ వైపు అడుగులు వేస్తోంది. తెలంగాణలో 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ చేశాం. బీఆర్ఎస్ పార్టీ నేతలు రుణమాఫీపై విమర్శలు చేస్తున్నారు. మేము చేసిన మంచిని చూసి వాళ్లు ఓర్వలేకపోతున్నారు



ఒంటి గంట వరకు మెట్రో రైలు

ప్రజా గొంతుక డెస్క్ ఉప్పల్ స్టేడియం వేదికగా రాత్రి 7 గంటలకు భారత్ %-% బంగ్లాదేశ్ మూడో టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో స్టేడియం వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పాసులు ఉన్నవారిని మాత్రమే స్టేడియంలోకి అనుమతిస్తున్నారు.ఇక.. మ్యాచ్ దృష్ట్యా అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో రైలు సమయం పొడిగించినట్లు మెట్రో అధికారులు తెలిపారు. ఆర్టీసీ కూడా అదనపు బస్సులను నడిపేందుకు రెడీ అయ్యింది. ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మూడు టీ20ల సిరీసన్ను 2-0తో భారత్ కైవసం చేసుకుంది. క్లీన్ స్వీప్ చేసేందుకు టీమిండియా సిద్ధమైంది.

రావణదహనానికి విల్లుపట్టిన ముర్ము, మోదీ

ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా విజయదశమి వేడుకలుఅంబరాన్నంటుతున్నాయి. దేశరాజధానిలోని మాదవ్ దాస్ పార్క్లో శ్రీ ధార్మిక్ లీలా కమిటీ నిర్వహించిన వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపాల్గొన్నారు.దేశవ్యాప్తంగా విజయదశమి అంబరాన్నంటుతున్నాయి. దేశరాజధానిలోని మాదవ్ దాస్ పార్క్ శ్రీ ధార్మిక్ లీలా కమిటీ నిర్వహించిన వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిర్వహించిన 'రావణదహన్' కార్యక్రమంలో వీరిరువురూ విల్లు చేతపట్టి శరసంధానం చేశారు. దీనికి ముందు రాష్ట్రపతి, ప్రధాన మంత్రి వేదిక వద్దకు చేరుకోగానే రామలక్ష్మణ వేషధారులకు తిలకం దిద్దారు.నవరాత్రుల చివరిరోజున విజయదశమి (దసరా)ని ఎంతో వైభవంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తుంటారు. ఇందుకు సంబంధించిన పురాణగాథలు కూడా చాలానే ఉన్నాయి. దుష్టుడైన రావణాసురుని రాముడు యుద్ధంలో ఓడించిన రోజును విజయదశమిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దసరా పండుగతోనే దీపావళి సన్నాహాలు కూడా మొదలవుతాయి. విజయదశమి వెళ్లిన 20 రోజులకు దీపావళి వేడకను అత్యంత వైభవంగా దేశప్రజలు జరుపుకుంటారు.

మోదీ వ్యాఖ్యలకు ఖర్గే కౌంటర్

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ పార్టీని తరచు 'అర్బన్ నక్సల్' పార్టీగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శిస్తుండటంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయనకు ఇది అలవాటుగామారిందన్నారు.కాంగ్రెస్ పార్టీని తరచు 'అర్బన్ నక్సల్' పార్టీగాప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శిస్తుండటంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. ఆయనకు ఇది అలవాటుగా మారిందని, బీజేపీ 'టెర్రరిస్టుల' పార్టీ అని కౌంటర్ ఇచ్చారు.మోదీ ప్రతిసారి కాంగ్రెస్ పార్టీపై అర్బన్ నక్సల్ పార్టీ అంటూ ముద్ర వేస్తున్నారు. ఇది ఆయనకు అలవాటుగా మారింది. మరి ఆయన పార్టీ మాటేమిటి? బీజేపీ టెర్రరిస్టుల పార్టీ. కొట్టిచంపడాలు ఆ పార్టీ చేస్తుంటుంది. కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేసే హక్కు ఆయనకు లేదు" అని ఖర్గే అన్నారు.అదేవిధంగా అక్టోబరు 9న జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత కూడా మోదీ.. కాంగ్రెస్పై అర్బన్ నక్సల్సన్ను ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. మహారాష్ట్రలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మోదీ వర్చువల్ మాట్లాడారు. " హర్యానా ఎన్నికల్లో బీజేపీ విజయం దేశంలోని మూడ్ని తెలియజేస్తోంది. కాంగ్రెస్, అర్బన్ నక్సల్స్ విద్వేషపూరిత కుట్రలకు తాము బలికాబోమని ప్రజలు చూపించారు" అని అన్నారు.

మల్లన్న గుడి నిర్మాణానికి భూమి పూజ

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటికేశవపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న గుడి నిర్మాణానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి, మల్లన్న స్వామికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ యాదవ సంఘం ప్రెసిడెంట్ సోములు యాదవ్ ,యాదవ సంఘం పెద్దలు, గ్రామ పెద్దలు ,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం కార్యాలయం ఎదురుగా ఉన్నజమ్మి చెట్టుకి శమీ పూజా చేయడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్, బండమీది మల్లేష్,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, తాడూరి శిరీష పరమేష్,కామిషెట్టి శైలజ భాస్కర్, నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌను అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, ఊదరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బి పి ఆర్, వై డి ఆర్ ఆధ్వర్యంలో దుర్గ మాత నిమజ్జనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: అక్టోబర్ 12: నాగార్జున సాగర్ నియోజక వర్గం

బి పి ఆర్, వై డి ఆర్ ఆధ్వర్యంలో దుర్గ మాత నిమజ్జనంతొమ్మిదవ రోజు దుర్గామాత పూజలో పాల్గొన్న తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ ఎడవల్లి దిలీప్ రెడ్డి, బి పి ఆర్, వై డి ఆర్ అధ్యక్షులు గడ్డం సజ్జన్ మూడో వార్డ్ మెంబర్ జినకల యాదయ్య కాంగ్రెస్ నాయకులు లింగాల సైదులు కోడుమూరు సైదిరెడ్డి కాకునూరు శ్రీనివాసరెడ్డి మాజీ ఉపసర్పంచ్ లింగాల వెంకటేశ్వర్లు కంభంపాటి వెంకటేశ్వర్లు మునగాల సైదయ్య రాముల వారి గుడి పురోగతుడు నాగేంద్ర అయ్యగారు మరియు గ్రామ పెద్దలు పూజలో పాల్గొనడం జరిగింది

ఘనంగా దుర్గ మాత విగ్రహం నిమర్జనం

ప్రజా గొంతుక బచ్చపేట మండలం శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామం చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. దుర్గామాత కు బచ్చన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో దుర్గాదేవి విగ్రహాన్ని శోభయాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు, యువకులు దుర్గామాత నీ కొలుస్తూ నృత్యాలు చేశారు. మహిళలు మంగళ హరతులతో ఆమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పరదే శ్రీనివాస్ మహేందర్ , కర్ణాకర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, అంజన్ రెడ్డి, శ్రీశైలం,రంగు కిట్టు, మల్లేశం శ్రీ సాయి, నాగరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు

2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క
ప్రజా గొంతుక అక్టోబర్ 12 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గంలో అశ్వారావుపేట మండలంనారంవారిగూడెం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సమీపంలో నూతనంగా నిర్మించిన 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక ప్రణాళిక శాఖల మంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క,వ్యవసాయ కో ఆపరేటివ్ టెక్ టైల్స్ %ఉ% హ్యాండ్లుమ్స్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది.అనంతరం తెలుగురాష్ట్రాల పామాయిల్ సాగు రైతులకు నిర్వహించిన అవగాహనా సదస్సులో రాజకీయ ప్రముఖులు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం అవలంభిస్తున్న విధానాలను చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేందర్ వి పటేల్ మరియు వ్యవసాయ సంబంధిత అధికారులు,శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో అధిక దిగుబడుల కోసం తీసుకోవాలి జాగ్రత్తలు అంతర పంటల సాగు వ్యవసాయంలో వినూత్న పంటలపై అవగాహన,ఆయిల్ ఫామ్ మద్దతు ధర కోసం చేయవలసిన కృషి,నూతనంగా సాగుచేసే రైతులకు ప్రభుత్వ రాయితీలు తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది.

విజయ దశమి శుభాకాంక్షలు గిరిజన రాష్ట్ర మహిళా మోర్చా కన్వీనర్ ,భానోత్ జ్యోతి నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్:12 హైదరాబాద్

బానోత్ జ్యోతి నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ ఉమెన్స్ వింగ్ కన్వీనర్

రావణాసురుడి అఘాయిత్యాలకు,మహిషాసురుడి అమానుషాలకు,అంతం కలిగిన రోజు..అజ్ఞానం పై విజ్ఞానం గెలిచిన రోజు..అధర్మం పై ధర్మం విజయం సాధించిన రోజు..మనందరి జీవితాల్లో – సమాజంలో ఎదురయ్యే అడ్డంకులను – అరిష్టాలను ఎదురుకునే ధైర్యాన్ని ఇవ్వాలని ఆశిస్తూ..శమీ శమయతే పాపంశమీ శత్రు వినాశినీఅర్జునస్య ధనుర్ధారిరామస్య ప్రియదర్శిని.మీకు మీ కుటుంబ సభ్యులందరికీ విజయదశమి శు భాకాంక్షలు

విజయదశమి సందర్భంగా ములుగులోని క్యాంపు కార్యాలయంలో ఆయుధ పూజ కార్య క్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

జమ్మి కొమ్మకు శమీ పూజ నిర్వహించిన మంత్రి సీతక్క
ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 12: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయ దశమి(దసరా) పర్వదినాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర ప్రజలకు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. పాప వినాశనానికి, సత్యానికి, ధర్మానికి చిహ్నంగా నిలిచే దసరా సామూహిక వేడుకకు ప్రతీక గా నిలుస్తుందన్నారు. తెలంగాణలో పెద్ద పండుగ దసరాను సోదర భావంతో, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తన భద్రత వ్యక్తిగత సిబ్బందితో కలిసి మంత్రి సీతక్క దసరా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి కుల్కచర్ల గ్రామ పెద్దలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఘనంగా విజయదశమి వేడుకలను గ్రామ పెద్దలు కరణం ప్రహ్లాద్ రావు, బొలుసని భీంరెడ్డి, శేరి రాంరెడ్డి, సుంకిరెడ్డి కృష్ణారెడ్డి నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు.చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు.సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు.జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.తర్వాత గ్రామ ప్రజలందరూ ఒకరినొకరు ఆప్యాయంగా జమ్మి పంచుకొని అలై బలై చేసుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

మల్లంపేట్ దుర్గా నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే ...

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ లో ఏర్పాటుచేసిన దుర్గా నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శక్తికి స్వరూపమైన దుర్గాదేవిని కొలవడంతో చేపట్టిన ప్రతి కార్యంలో విజయం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్ గౌడ్, నీలం రెడ్డి, ద్రోణాచారి, లింగం గౌడ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

బౌరంపేట్ లో డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన ఈ హాస్పిటల్ ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బాలాజీ కేతినేని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ .
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

దుండిగల్ మున్సిపల్ పరిధి మల్లంపేటలోని డ్రీమ్ వ్యాలీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కెపి .వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి దశమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని కృప, కటాక్షాలు ప్రజలందరిపై సమృద్ధిగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పడాల మనోజ, నాయకులు రాఘవేందర్ గౌడ్, నీలం రెడ్డి, ద్రోణాచారి, లింగం గౌడ్, బ్రహ్మచారి, డ్రీమ్ వ్యాలీ అసోసియేషన్ అధ్యక్షులు హెచ్. దశరథ్, కాలనీవాసులు సుధాకర్, వేణునాథ్, భవాని, వరలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫా ఫిట్నెస్ స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 – సూరారం డివిజన్ లో కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ స్టూడియోను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నేటి దైనందిక జీవనంలో శారీరక దృఢత్వం ఎంతో అవసరమని, శారీరక దృఢత్వం పెంపులో ఫిట్నెస్ స్టూడియోలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో మన్నె బాలేష్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, పాక్స్ డైరెక్టర్ పరిశ శ్రీనివాస్ యాదవ్, ఫిరోజ్, వెంకటేష్, దొడ్ల ఆంజనేయులు, అజయ్, గోపాల్ నాయక్, వెంకటేష్ గౌడ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టకీల క్లబ్ లాంచ్ ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని బాచుపల్లిలో టకీల క్లబ్ లాంజ్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంభీపూర్ దసరా వేడుకల్లో కౌన్సిలర్ శంబిపూర్ క్రిష్ణ .

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో దసరా సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి ఆలయంలో జమ్మి చెట్టు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు.టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ అందరి ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దసరా పండగ సందర్భంగా చిన్ననాటి మిత్రులందరిని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహాన్ని పునః ప్రారభించిన పీసరి కృష్ణారెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ 60 గజాలు లక్ష్మి నగర్ కాలనీ లో బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి ముఖ్యతిధిగా పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని పునః ప్రతిష్టించడం జరిగింది..భగవద్గీత జాగరణ ఫౌండేషన్ అధ్యక్షులు గుడ్ల జగదీశ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ దసరా ఉత్సవం సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ గ చిత్రపటాన్ని ప్రతిస్థాపన చేయడం నూతన కాషాయ ధ్వజాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.స్వయంగా భవానీ అమ్మవారు శివాజీ కి ఖడ్గం ఇచ్చిందని తల్లి జిజియా బాయి తయారుచేసిన కుమారుడు శివాజీ మహారాజ్ హిందూ ధర్మ పరిరక్షణకై అప్పటికే విదేశీ పుష్కరుల చేతిలో ధ్వంసమైన ఆలయాలను కాపాడి ఒక్కొక్కటిగా ఎన్నో సామ్రాజ్యాలను అజయంగా గెలిచిన వీరుడు అలాంటి శివాజీ మహారాజ్ ను మనం నిత్యం గుర్తుచేసుకోవాలని కాలనీ సభ్యులు కులం ప్రాంతం అని భేదాభిప్రాయాలు లేకుండా ధర్మాన్ని కాపాడుకుంటూ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని తెలిపారు...కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ దుండిగల్ ఖండ కార్యవహా బి లక్ష్మారెడ్డి , డి ప్రభాకర్ రెడ్డి,సిహెచ్ నారాయణ,జంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తలారి రాము,కొమ్ము ప్రశాంత్,తిరుపతి రెడ్డి,సత్యాచారి,తలారి శ్రీశైలం, ప్రసాద్,ఆంజనేయులు చారి,ప్రశాంత్,శివ,నాగ శేషు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి .

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

విజయదశమి పండుగను పురస్కరించుకుని శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

భూమి పూజలో కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ షిరిడి హిల్స్ పరిధిలో పాండు రాజ్ భూమి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి వారి కుటుంబ సభ్యులు.

దసరా ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు